సిద్ధుఁడు నిత్యముక్తుఁడు నచేతనుఁ డౌటను, శాస్త్రము ననుటే
బద్ధత చింతనం బనఁగఁ, బాయక నిల్చిన ముక్తి చింతయుఁటే ॥

ద్వి॥ రూప మరూప మరూపరూపము శ్రీ
రూప మనిన ముక్తి, రూపరూప మన్న
రూపరూపము నంటమి రూపసాంకార
రూపము పోలియుఁటే రూపముక్తి యగు ॥

ద్వి॥ సద్వస్తువగు సుఖస్వానుభవమును
సద్విద్య యొసఁగును స్వాశ్రితులకును
జయతు సద్వస్తువు, జయతు సద్విద్య
జయతు సద్విభుఁడు సన్మయ సాకృతియు ॥

కం॥ రూప మరూపము రూపా
రూపములని ముక్తి మూఁడు రూపము లనుదే?
ఈపగిదిఁ దలఁచి సరూ మను
రూపము పోలియుటయె ముక్తి; రూఢిఁ గనుమా ॥

ద్వి॥ దశల నన్నిటి నీవు తద్ద శోధించి
పరము నత్యుచ్ఛమౌ పదము భావమున
నాలంబనముగొను; మన్నివస్తువుల
సమ్యగ్గ్రహము విజ్ఞానము నీకు;
అదృష్టితోఁ గోరి నటు విహరింపు;
ఉల్లాసహర్ష సముద్వేగ గర్హా
రంభ సంరంభియౌ నితఁ డనఁగ
నాశలకు పాశము లన్నియు నూడ
సర్వవృత్తులయందు సమతనుబూని
ప్రకృతి కార్యస్థత బయటికిఁ దోఁప,
రాసువా, లోకాన రాణఁగ్రీడింపు॥

సీ॥ బహువిధదశలన్ని పరిశీలనముచేసి
సత్పరంపద నొది తత్పదమును
వృత్తినఁగొని భువి నెన్నడుకు గ్రీడింపు;
భావములన్నింట భావమదియు
నెఱిఁగితి; వాదృష్టి నొప్పడుకు విడువక,
యిలయందు నర్తిలు మిచ్ఛపగిది;
సంభ్రమ సంతోష సంతాపకోపన
మారంభసంరంభ ధారియనఁగ

గీ॥ వ్యాజముగ విహరింపు లో నములఁజగుచు,
నాశపాశముల్వీడియు, యన్నివృత్తు
లందు సమభావముగలిగి, యవనియందు
వేషయుక్తుఁడై, వెలిసాడు, వీర, రామ॥

ద్వి॥ జ్ఞాన మింద్రియజయ మేనికొసంగు
నతఁ డాత్మవిదుఁడు సత్యజ్ఞాననిష్ఠ

